పత్రికాప్రకటన                                   కాకినాడ, నవంబర్ 5, 2018.

## ప్రోజెక్టుల పనులు నిర్ణీత కాలంలో పూర్తి అవ్వాలి.

—కలక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలో అమలు జరుగుతున్న వివిధ ప్రోజెక్టుల పనులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో వివిధ ప్రోజెక్టుల పురోగతిని కలక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న ఎన్‌హెచ్-216 రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పిఠాపురం వద్ద రైల్వే లైను పై గడ్డర్ ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఫేజ్-3 మరియు ఫేజ్-4 పనులను వేగవంతం చేయాలని, ఈ పనుల ప్రగతిని జాయింట్ కలక్టర్-2 ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఫేజ్-4 పనులకు సంబంధించి భూ సేకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని అమలాపురం ఆర్‌డిఓను కలక్టర్ సమీక్షించారు. జిల్లాలో పెద్దాపురం, గోకవరం ఆర్ అండ్ బి రోడ్డు పనుల్లో భాగంగా నవంబర్ నెలాఖరు నాటికి పెద్దాపురం, జగ్గంపేట రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో భారత్ మాలా రోడ్డు నిర్మాణానికి అవసరమైన సర్వే పనులను వెంటనే పూర్తి చేయాలని కూడా కలక్టర్ ఆదేశించారు. కాకినాడ స్మార్ట్ సిటీ పనులను కలక్టర్ సమీక్షిస్తూ కాకినాడలో స్మార్ట్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని, అదే విధంగా కళాక్షేత్రం నిర్మాణం, ప్రతాప్‌నగర్ బ్రిడ్జ్, క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా చేపడుతున్న జిల్లా పరిశ్రమల కార్యాలయం, పెద్దాపురం ఆర్‌డిఓ కార్యాలయం, మరియు ఐదు తహశీల్దార్ కార్యాలయ భవనాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కలక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, కాకినాడ మున్సిపల్ కమీషనర్ కె.రమేష్, ఆర్ అండ్ బి ఎస్ఇ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పత్రికాప్రకటన                                   కాకినాడ, నవంబర్ 5, 2018.

## మేలైన దేశం కోసం నేను ఓటు వేస్తాను.

## స్వీప్ సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించిన కలక్టర్ కార్తికేయ మిశ్రా,.

ఓటర్లను చైతన్యం చేసే కార్యక్రమంలో భాగంగా మేలైన భారత దేశానికి నేను ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రారంభించిన సంతకాల ఉద్యమానికి జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తాను సంతకం చేయడం ద్వారా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో ప్రారంభమైన ఈ సంతకాల ఉద్యమంద్వారా ఓటరుగా గర్విస్తున్నాను, ఓటు వేయుటకు సిద్ధంగా ఉన్నాను, మరియు ఎటువంటి ప్రలోభాలకు లోబడకుండా నిజాయతీగా ఓటు వేస్తాను అనే ప్రతిజ్ఞతో ఈ సంతకాల సేకరణను చేపట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు సంతకాలు చేయడం ద్వారా తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

( సమాచార శాఖచే జారీ)